www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 19 జనవరి 2025



కార్మిక సమస్యలపై పోరాటాలు ఉద్ధృతం చేస్తాం

చిత్తూరు సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలను ఉధృతం చేయడానికి గుంటూరులో జరుగుతున్న ఐదు రోజుల రాష్ట్ర వర్క్‌షాప్‌లో చిత్తూరు జిల్లా నుంచి సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్త పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్త వర్క్‌షాప్‌లో నిర్ణయించిన ప్రకారం జిల్లాలో కూడా కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.



రాష్ట్ర వర్క్‌షాపులో మాట్లాడుతున్న గిరిధర్ గుప్తా

కొనసాగుతున్న కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియ


కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో అభ్యర్థులు పరుగులు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియలో 9వ రోజు శనివారం మహిళా, పురుష అభ్యర్థులకు ఇంచార్జ్ ఎస్పీ వి.రత్న పర్యవేక్షణలో నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన పరీక్షల నిర్వహణలో అత్యధికంగా 750 మంది పాల్గొన్నారు. ఫిజికల్ మెజర్మెంట్‌లో భాగంగా పురుషులకు ఎత్తు, ఛాతీ, మహిళలకు ఎత్తు, బరువు కొలిచారు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు ఆదేశాలు, నియమ నిబంధనలు మేరకు ఈ పరీక్షలు పటిష్టంగా జరిపించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలు. బయోమెట్రిక్ అథెంటికేషన్, ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు, ఆర్ఎఫ్ఐడి ట్యాగుల పంపిణీ, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు (1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్) రిజల్ట్ కౌంటర్ వరకు కేటాయించిన విధులను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించారు. భర్తీ ప్రక్రియ పారదర్శకంగా, పూర్తిగా అభ్యర్థుల ప్రతిభపాటవల ఆధారంగానే జరుగుతుందని కావున అభ్యర్థులు, వారి తల్లితండ్రులు దళారులు, మధ్యవర్తులను నమ్మకుండా, మోసపోకుండా ఉండవలనని, ఎవరైనా మేము భర్తీకి సహకరిస్తామని నమ్మబలికిన డయల్ 100 కు గాని పోలీసు నెం.94409 00005కు గాని ఫోన్ చేసి ఫిర్యాదు చేయవలనని కోరారు.

కానిస్టేబుల్ ఎంపికలో గాయపడ్డ యువతి

మెరుగైన వైద్యం కోసం మదనపల్లి హాస్పిటల్ కు తరలింపు

జిల్లాలో జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ సమయంలో ఓ యువతి గాయపడ్డంతో వెంటనే చిత్తూరు జిల్లా పోలీస్ రిక్రూట్మెంట్ ఇంచార్జ్ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సంబంధిత సిబ్బంది ద్వారా హుటాహుటిన వెంటనే వైద్యం నిమిత్తం హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. వాయల్పాడుకు చెందిన షకీలా శనివారం జరిగిన కానిస్టేబుల్ పోలీస్ రిక్రూట్మెంట్ పోటీలలో 1600 మీటర్ల పరుగు పందెంలో కాలుజారి కింద పడ్డారు. కాలు ఫ్రాక్చర్ కావడంతో వెంటనే ఇంచార్జ్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్పీ ఈ సమాచారం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ రవి ప్రకాష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. చిత్తూరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి వైద్యులను సంప్రదించి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం ఎస్పీ వారి కుటుంబసభ్యులతో మాట్లాడి ఆమెను మదనపల్లిలోని హాస్పిటల్‌కు తీసుకెళ్లెందుకు కావలసిన ఏర్పాట్లను చేసి గాయపడిన మహిళను వాహనం ద్వారా మదనపల్లి పంపించారు.


గాయపడ్డ యువతిని పరామర్శిస్తున్న ఇన్‌చార్జి ఎస్పీ రత్న

పకడ్బందీగా మాతా శిశుసంరక్షణ

డిఎంఅండ్‌హెచ్‌ఒ


సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్ హెచ్‌ఒ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: మాతా శిశుసంరక్షణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ సుధారాణి తెలిపారు. శనివారం జిల్లాలోని ఆశా నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్‌హెచ్‌ఒ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మనం ఇచ్చే ప్రతి సేవ కచ్చితంగా ఉండాలి, 1000 రోజులపాటు వారిపై నిఘా ఉంచి ప్రతి సేవ ఎప్పటికప్పుడు అందించాలని తద్వారా మాత శిశు మరణాలు లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని, సమాజంలో ఆరోగ్యానికి మొదటి సూచిక మాత శిశు మరణాలు లేని సమాజం కోసం కృషి చేయాలన్నారు. అలాగే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 100 శాతం అందించేటట్లు ప్రతి ఒక్కరూ బాధ్యతతో నిర్వహించాలన్నారు. అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ నందు కొత్త క్యాన్సర్ కేసులను కనుగొనడానికి ప్రతి ఇల్లులో ప్రతి ఒక్కరిని కచ్చితంగా చెక్ చేసి యాప్ నందు నమోదు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఆర్‌బిఎస్‌కె స్క్రీనింగ్‌లో 4 రకాల లోపాలను, స్క్రీనింగ్ కచ్చితత్వంతో చేసినట్లయితే చిన్నప్పుడే వారి లోపాలను చికిత్స ద్వారా అందించి ఆరోగ్యం వంతులను చేయచ్చున్నారు. అలాగే సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై నిఘా ఉంచి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పిహెచ్‌సి పరిధిలో చేసే ప్రతి ఆరోగ్యకర కార్యక్రమాన్ని నోడల్ అధికారులు మానిటర్ చేసినట్లయితే అద్భుత ఫలితాలు అందించ వచ్చున్నారు. అన్ని రకాల యాప్స్‌లో ఏ రోజుకు ఆ రోజు పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. ఇలా అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్ని పర్యవేక్షించి మన జిల్లాను ముందు ఉంచాలన్నారు. డిఐఒ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ జానకిరావు, డాక్టర్ శిరీష, డాక్టర్ అనిల్ కుమార్, రామ్మోహన్, మూర్తి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సేవకు గుర్తింపు

చిత్తూరు పార్లమెంట్‌కు రెండో ర్యాంక్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సేవకు గుర్తింపు ఎప్పుడూ ఉంటుందన్న సత్యాన్ని నిజం చేసారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. జనవరి 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ర్యాంకుల జాబితాలో చిత్తూరు పార్లమెంటుకు రెండవ స్థానం దక్కిడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేసిన కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని కూటమి నాయకులు, కార్యకర్తలు చిత్తూరు పార్లమెంటు సభ్యుడి చిత్తశుద్ధిని, ప్రజాసేవను కొనియాడుతున్నారు. దీనిపై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతోనే తాను చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము కానేయకుండా ప్రజా శ్రేయస్సుకోసం అనునిత్యం శ్రమిస్తానని ఆయన తెలిపారు. అలాగే పల్లెప్రాంతాల ప్రగతి కోసం 5 కోట్ల పైచిలుకు ఎంపీ నిధులను కేటాయించినట్లు ఎంపి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొన్ని పనులు పూర్తిగాక, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్లు చెప్పారు. అదేవిధంగా పాకాల రైల్వే డిపో ఏర్పాటుతో చిత్తూరు పార్లమెంటు రూపురేకలు మారనున్నాయని తెలియజేశారు. ఎం.ఎస్.ఎం.ఈల ద్వారా యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తానన్నారు. అంతేకాకుండా మామిడి రైతుల సంక్షేమం పై దృష్టి సారించానని, ఇందుకోసం చిత్తూరు జిల్లాలో మ్యాంగో బోర్డును నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నామన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చిత్తూరు పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆశీస్సులు, చిత్తూరు పార్లమెంటు పరిధిలోని శాసనసభ్యులు, అధికారుల సమన్వయం, సమిష్టి కృషితోనే సాధ్యమైందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు రెండవ ర్యాంకు దక్కించుకోవడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అమర్‌నాథ్‌రెడ్డి, గురజాల జగన్మోహన్, డాక్టర్ థామస్, డాక్టర్ మురళీమోహన్, గాలిభాను ప్రకాష్‌లతో మాజీ ఎమ్మెల్యే ఏయస్.మనోహర్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.



చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే

ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు


చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కొనియాడారు. నందమూరి తారక రామారావు వర్ధంతిని చిత్తూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నగరంలోని డిసిసిబి బ్యాంక్ ఆవరణం, నగరపాలక కార్యాలయం, జిల్లా పరిషత్ ఆవరణం, గాంధీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. గాంధీ సర్కిల్లో అన్నదానం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, రాజేశ్వరి, అట్లూరి శ్రీనివాసులు, కొదండ యాదవ్ పాల్గొన్నారు.

సోమల: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాలలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సోమల బస్టాండ్ కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్య నాయుడు, పిఎం మల్లికార్జున, మణి, సతీష్, బాలకృష్ణ నాయుడు, భాను ప్రకాష్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, హరి ప్రసాద్ నాయుడు, ఉమాపతి నాయుడు, చినబాబు, వినోద్ కుమార్


సదుంలో..

ఎస్ఆర్ పురం: పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతిని మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలాజీ నాయుడు, నిరంజన్ రెడ్డి, హేమాద్రి యాదవ్, నాగరాజు, కుమార్, ఢిల్లీ, జలంధర్ నాయుడు, సూరి రెడ్డి నివాళి అర్పించారు.

వి కోట: ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలలో భాగంగా శనివారం వీ.కోట ఎన్టీఆర్ సర్కిల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు బట్టలు పంపిణితో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, మండల అధ్యక్షులు రంగనాథ్, రాంబాబు, విశ్వనాధ్, సోమశేఖర్, చౌడప్ప, ఈశ్వర్ గౌడు, శబరీష్, శివకుమారి, సుబ్రహ్మణ్యం శెట్టి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చాలని


జీడీ నెల్లూరులో..

పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం మండల అధ్యక్షులు జయప్రకాష్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. శేషాపురంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేచి నివాళులర్పించారు. సర్పంచ్ కోక ప్రకాష్ నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చందు, మాజీ ఎంపీటీసీ మహేంద్ర, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ పాల్గొన్నారు

గంగాధర నెల్లూరు : జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణం నాయుడు, మండల అధ్యక్షుడు స్వామిదాస్, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, ధనుంజయ నాయుడు, రాంబాబు రెడ్డి ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం గంగాధరనెల్లూరు బస్టాప్ వద్ద ఆయన చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు.

వెదురుకుప్పం: మండలఅధ్యక్షులు లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. మండల


బంగారుపాళ్యంలో..

నాయకులు మోహన్ మురళి, ముని చంద్రారెడ్డి, నరసింహ యాదవ్, దేవరాజులు నాయుడు, బిఎం రవి శ్రీనాథ్ రెడ్డి, వెంకటేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుడిపల్లి: మండలంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండల అధ్యక్షులు టిఎం.బాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. మాజీ జెడ్‌పిటిసి బెట్టప్ప నాయుడు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్రమణి పాల్గొన్నారు.

తవణంపల్లి: నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర చౌదరి, మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి సునీల్ కుమార్, సర్పంచ్ ధనలక్ష్మీ రవిచంద్రరెడ్డి, నాయకులు అమరేంద్ర నాయుడు, శరవణ కుమార్, వినాయక, పట్నం గోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం : మండలలో గాండ్లమిట్టకూడలి వద్ద ఎన్టీఆర్ 29వ వర్ధంతిని మండల పార్టీ అధ్యక్షులు చెంగలరాయల యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ సెల్ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు, తిరుమలనాథ్, వాసుదేవరెడ్డి, దాసరి గణేష్, గోపాల్ శెట్టి, గోవిందస్వామి పాల్గొన్నారు.

కుప్పం టౌన్ : కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. అలాగే ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య దొరస్వామి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఆవరణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసిన నివాళులు అర్పించారు.

శాంతిపురం : మండల కేంద్రంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని మండల నాయకులు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి, రాళ్ళబూదుగురులో బస్టాండు కూడలి వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళి అర్పించి అనంతరం అన్నదానం చేశారు.

రొంపిచర్ల: స్థానిక బస్టాండ్ ఆవరణలో మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రవి నాయుడు, కృష్ణమ నాయుడు, ఓబులేశ్వర్ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, అమర్నాథరెడ్డి, స్థానిక సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, అన్సర్ బాష పాల్గొన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి నిర్వహించారు. మండల నాయకులు లెక్కల ధనుంజయ నాయుడు, సిహెచ్ కుమార్ రెడ్డి, గోపి నాయుడు, రాణి ప్రభాకర్, రవీంద్రనాథ్ రెడ్డి, వక్కల ప్రభాకర్, రామ్మూర్తి, సయ్యద్ బాషా పాల్గొన్నారు

సదుం : సదుం బస్టాండ్ కూడలిలో తెలుగు దేశం నాయుకులు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వై.వెంకటరమణారెడ్డి, వై.మహేశ్వర్ రెడ్డి, బి.రెడ్డి ప్రసాద్‌రెడ్డి, వై.శ్రీనివాసులు రెడ్డి, వై.మునిరెడ్డి, బోడుకూరి నారాయణ, అమర గౌడ్ పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు వై. వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సదుం ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లు, అన్నం పొట్లాలు పంపిణీ చేశారు. క్రిష్ణమూర్తి, కుమార్, మారుతీ రెడ్డి, జగన్మోహన్, మౌలా, వెంకటేష్, పాల్గొన్నారు.

యాదమరి: పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని చెక్‌పోస్టు కూడలి వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అన్నదానంతోపాటు పేదలకు బట్టలు పంపిణీ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, ఎంపిటిసి శ్రీనివాసులు, సర్పంచులు వి.శంకరప్ప, కృష్ణమూర్తి, వెంకటేశు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండల కేంద్రంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీరాములు, భాను ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి చెంగా రెడ్డి, సుధాకర్ రెడ్డి, రోజా కృష్ణారెడ్డి, మురహరి రెడ్డి, కృష్ణారెడ్డి, మురళి పాల్గొన్నారు.


వి కోటలో..

కోరం లేకుండానే

సర్వసభ్య సమావేశం

బాయ్‌కాట్ చేసిన వైసీపీ ఎంపీటీసీలు




ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం కోరం లేకుండానే రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహించేశారు. మండలంలో మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇందులో ఇద్దరు మాత్రమే తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీటీసీలు ఉన్నారు. ఇటీవల ఎంపీపీ కుమారి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో తెలుగుదేశం బలం మూడుకు చేరింది. పూతలపట్టు 1 ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారెడ్డి మృతి చెందడంతో ప్రస్తుతం మొత్తం 12 మంది మాత్రమే ఎంపీటీసీలు ఉన్నారు. సర్వసభ్య సమావేశం జరగాలంటే కనీసం వన్ బై థర్డ్ మెజారిటీ ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కావాల్సి ఉంది. అంటే కనీసం నాలుగు నుంచి ఐదు మంది ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరైతే కోరం ఉన్నట్టు. అయ్యప్పగారిపల్లి, పాలకూరు సెగ్మెంట్లు ఎంపీటీసీలు మాత్రమే టిడిపికి చెందినవారు. 10.30 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం వీరిద్దరూ కూడా ఆలస్యంగా రావడంతో 12 గంటలకు సమావేశాన్ని కోరం లేకుండానే ప్రారంభించారు. సమావేశంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. గతంలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా కోరం లేకుండా సర్వసభ్య సమావేశం నిర్వహించడం పై పలువురు ఆశ్చర్యం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు.

వైసిపి ఎంపీటీసీల బాయ్‌కాట్

14 నెలలుగా తమకు జీతాలు అందడం లేదని.. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అయితే అధికారులు కనీసం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులకే ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించుకున్నారని.. ఉపాధి హామీ పథకంలో అక్రమాలు తలెత్తుతున్నాయని అనేకమార్లు ఎంపిడివోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని కారణంగా సమావేశాన్ని బాయ్‌కాట్ చేసినట్టు ప్రతిపక్ష పార్టీ ఎంపీటీసీలు తెలిపారు. కోరం లేకుండా సర్వసభ్య సమావేశం నిర్వహించడం పై జిల్లా పాలనాధికారి, జడ్పీ సీఈఓ కు వైకాపా ఎంపీటీసీలు ఫిర్యాదు చేయనున్నట్టు సమాచారం. ఎంపీపీ కుమారి, జడ్పిటిసి దేవిక, ఎంపీడీవో నాగరాజ, తహశీల్దార్ గురప్ప పాల్గొన్నారు.

భూమి రికార్డులు మార్చారని రైతు కుటుంబం ఆందోళన

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం


తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతు కుటుంబం

ప్రజాశక్తి- శాంతిపురం: తమ వారసత్వంగా వస్తున్న భూములు సంబందించిన భూ రికార్డును శాంతిపురం మండల రెవెన్యూ అధికారులు వేరే వారి పేరుకి మార్చారని నాయనపల్లికి చెందిన లక్ష్మమ్మ కుమారుడు లక్ష్మీపతి కుటుంబ సభ్యులు శనివారం మండల సచివాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళన చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం.. నాయనపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మకు 30 సొంనేగానిపల్లి రెవెన్యూ గ్రామ దాఖలాల ప్రకారం సర్వే నెంబర్ 15 /5లో 40 సెంట్లు భూమి జాతీయ రహదారికి ఆనుకొని ఉంది. ఈ భూమికి సంబంధించిన భూ రికార్డును కర్ణాటక రాష్ట్రం చిలకుత్తూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పేరు పైన రెవెన్యూ అధికారులు మార్చినట్లు వారు తెలిపారు. తమది నిరుపేద కుటుంబమని కూలి చేస్తే గాని కడుపు నిండదని అలాంటి వారికి సంబంధించిన భూములు వేరే వారి పేర్లు ఎలా మారుస్తారని కన్నీరుమున్నీరయ్యారు. ఉన్న ఒక ఆధారం కోల్పోతే దిక్కేలేదని బోరను విలపించారు. తమ కుటుంబానికి జీవనాధారంగా ఉన్న భూమికి సంబంధించిన రికార్డులు వేరే వారి పేర్లకు మార్చడంతో మనస్థాపన గురై తమ కుటుంబం సచివాలయం ఎదుట ఆత్మహత్య చేసుకుంటున్నామన్నారు. తాము సాగు చేసుకుంటున్న భూమి సంబంధించిన రికార్డులు వారి తల్లిపేరుపై ఇంట్లోనే ఉన్నాయనుకున్నామని చూస్తే ఆన్లైన్లో వేరే వారి పేరు రావడంతో ఎందుకిలా జరిగిందని రెవెన్యూ అధికారులు అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఏం చేయాలో దిక్కుతోచక ఆత్మహత్య చేసుకుంటున్నామన్నారు. విషయం తెలుసుకున్న సోనియగానిపల్లి సర్పంచ్ మంజునాథ్ రెడ్డి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు విజయరామిరెడ్డిలు మండల సచివాలయం వద్దకు వెళ్లి వారిని సముదాయించారు. పూర్తి వివరాలు తెలుసుకొని రైతు కుటుంబానికి న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చారు. తహశీల్దార్ శివయ్య అక్కడికి చేరుకుని రికార్డులు ప్రకారమే తమ సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేసి ఉంటారని పూర్తి వివరాలు తెలుసుకొని తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తరువాత కుప్పం ఆర్డీవో కార్యాలయంకు వెళ్లి ఆర్డీవోకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు, దీనిపై పూర్తి వివరాలు సేకరించి తగు న్యాయం చేస్తామని ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు.

స్కీమ్ వర్కర్లకు అందని జీతాలు

కళ తప్పిన సంక్రాంతి

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి రోజున కూడా జిల్లాలో పెద్దసంఖ్యలో ఉన్న స్కీమ్ వర్కర్లు ఇచ్చే అరకొర జీతం అందకపోవడంతో స్కీమ్‌వర్కర్ల ఇంట పెద్దపండుగ బోసిపోయింది. ఇంటిల్లిపాది కొత్త బట్టలు, పిండి వంటకాలతో కళకళలాడాల్సిన వీరి కుటుంబాల్లో సంక్రాంతి కాంతులు కనిపించలేదు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేదలు సాదాసీదాగా పెద్దపండుగ జరుపుకున్నారు.

ఆశా, అంగన్వాడీ, సంఘమిత్ర ఇలా ప్రభుత్వ స్కీమ్‌లో పెద్దసంఖ్యలో స్కీమ్ వర్కర్లుగా వేలాది మంది పనిచేస్తున్నారు. సంఘమిత్రలకు ఆరు నెలలుగా జీతాలు అందక అల్లాడుతున్నారు. అంగన్వాడీలకు రెండు నెలల జీతం పెండింగ్, ఆశా వర్కర్ల పరిస్థితి ఇంతే... ఇక మధ్యాహ్న భోజన కార్మికులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల జీతాలు నెలనెలా చెల్లింపుల్లో జాప్యం కారణంగా ఈ ఏడాది సక్రాంతి కళ తప్పింది. పండక్కొ పబ్బానికో కుటుంబ సభ్యులకు కొత్తబట్టలు కొనే పరిస్థితి లేకుండా పోయింది. మరోవైపు మార్కెట్‌లో అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేల సాదాసీదాగా పండుగ జరుపుకోవాలన్నా పిండి వంటలు, పప్పన్నం కోసం కనీసం వెయ్యి రూపాయలు ఖర్చు చేయాల్సిందే.. నెలల తరబడీ జీతాలు అందకపోవడం అమాతంగా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు పెరగడం పండుగ నిర్వహణ తలకుమించిన భారం కావడంతో ఉన్నదాంట్లోనే సర్దుకోవాల్సి వచ్చింది.

ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేస్తాం.. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి నెలనెలా చెల్లిసాం.. స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించి ప్రతినెలా కనీస వేతానాలు అమలు చేస్తామని అధికారంలోకొచ్చిన నేతలు వీరి సమస్యల పరిష్కారంపై ఏమాత్రం చిత్తశుద్ధి చూపకపోవడంతో దీర్ఘకాలికంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అంగన్వాడీల వీరోచిత 42 రోజుల సమ్మె సందర్భంగా నాటి ప్రతిపక్ష పార్టీ అధికారమిస్తే అరచేతిలో వైకుఠం చూపిస్తామంది. తీరా ఎన్నికల్లో విజయం సాధించి వంద రోజులకు పైగా అవుతున్నా అంగన్వాడీల సమస్యలపై మీనమేషాలు లెక్కించడం సరికాదని ప్రభుత్వ తీరుపై ఆశా వర్కర్లు మండిపుతున్నారు. అలాగే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నారు.

లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేత

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని గంగాధర నెల్లూరు పంచాయతీలో గత పది సంవత్సరాలుగా పైగా ఎలాంటి స్థిర నివాసం లేకుండా గుడిసెలలో కాపురం ఉంటున్న 11 మంది లబ్ధిదారులను గుర్తించి ఇంటి పట్టాలు మంజూరు చేయడం సంతోషకరమని గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ తెలిపారు. త్వరలోనే లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి సంబంధించిన మంజూరు బిల్లులను అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇంటి పట్టాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ట్రైనీ కలెక్టర్ హిమవంశి, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండలంలోని వేల్కూరు పంచాయతీలోని ఏడిఎంఎస్ ఈ బిక్స్ షోరూంను ప్రారంభించారు.

కార్యకర్తలకు ఈ -ఆటోలు పంపిణీ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కార్యకర్తల సంతోషమే తన సంతోషమని, పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తల ఆర్థిక పరిపుష్టిని సాధించి జీవనం సాగించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. తన పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల కోసం తెప్పించిన ఈ-ఆటోలు, ఈ- స్కూటర్లు, సైకిళ్లు, తోపుడు బండ్లు, టీ స్టాల్స్, పానీపూరి బండ్లను శనివారం సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వీటిని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్, రాజేశ్వరి పాల్గొన్నారు.

జాతీయస్థాయి వేమన పద్యాల పోటీలు



ప్రజాశక్తి- గంగవరం: వేమన పద్యాలు దారి చూపే నేస్తాలని ప్రముఖ శతావధాని ఆముదాల మురళి పేర్కొన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో నిర్వహించిన జాతీయ స్థాయి వేమన పద్యాల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సాహిత్యాన్ని చదివితే సంస్కారం అలవడుతుందన్నారు. వందకు పైగా వేమన పద్యాలు చెప్పిన 50మంది పిల్లలకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసినాథం నాయుడు, పుష్ప ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, బంగారు పతకాలు పుస్తక బహుమతులు అందించారు.

నవోదయ పరీక్షకు 194 మంది హాజరు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: నవోదయ పరీక్షకు 194 మంది హాజరైనట్లు నవోదయ పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ చంగల్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవోదయ విద్యాలయ సమితిలో 6 వ తరగతిలో ప్రవేశం కొరకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు 231 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 194 మంది విద్యార్థులు హాజరైనారు 37 మంది గైర్హాజరయ్యారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నవోదయ పాఠశాలలో ప్రవేశించేందుకు అర్హత సాధిస్తారన్నారు. తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ రావు, నవోదయ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

పెద్ద ఉప్పరపల్లిలో

నేడు పశువుల పండుగ

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం పెద్ద ఉప్పరపల్లె గ్రామంలో ఆదివారం పశువుల పండుగ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. జిల్లాలోని అత్యంత వైభవంగా పెద్ద ఉప్పరపల్లిలో పశువుల పండుగ నిర్వహించడం జరుగుతూ వస్తూ ఉంది. పశువుల పండుగ నిర్వహించేందుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో పండుగ జరగలేదు. ఈ సంవత్సరం వేడుకగా నిర్వహించేందుకు పసలమంద ప్రాంతంలో ఎర్రమట్టి తోలడం రంగు కాగితాలు అలంకరించడం చేస్తున్నారు. పశువుల పండుగ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ, ఇద్దరు ఎస్ఐలు, 20మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నట్లు సోమల ఎస్సై శివశంకర్ తెలిపారు. బ్యారికెట్లు నిర్మించడం ఇతర ఏర్పాట్లను పోలీసులు పర్యవేక్షించారు.

రోడ్డుకు మహర్దశ

స్థానికుల నుంచి వివరాలు ఆరా తీసిన కలెక్టర్, ఎమ్మెల్యే



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : జాతీయ అధ్యక్షులు, మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో నడిచిన రోడ్డుకు డబుల్ రోడ్డు వెయ్యటానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా శనివారం చిత్తూరు –పుత్తూరు జాతీయ రహదారి పుల్లూరు క్రాస్ నుండి ఏఎం పురం, పద్మాపురం, పుల్లూరు, ఎగువ కమ్మకండ్రిగ మీదుగా గంగాధర నెల్లూరు మండలంలోని రంగాపురం క్రాస్ వరకు రోడ్డును డబుల్ రోడ్డు వేయడానికి కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ రోడ్డును పరిశీలించారు. సాధ్యాసాధ్యాలను స్థానికులు అడిగి తెలుసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

హరికిషన్‌కు పురస్కారం

ప్రజాశక్తి- గంగవరం : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో స్థానిక కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో పైనేని చిన్న బుచ్చినాయుడు స్మారక పురస్కారాన్ని కర్నూలుకు చెందిన బాల సాహితీవేత్త డాక్టర్ హరికిషన్‌కు, వి.బసయ్య స్మారక పురస్కారాన్ని ప్రవచనకర్త గుమ్మడి జయరాం రెడ్డికి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసినాథం నాయుడు, పుష్ప, చంద్రశేఖరయ్యలు అందించారు. ఈ కార్యక్రమంలో ధనంజయ రామకృష్ణప్ప, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, శ్రీనివాసులు రెడ్డి, కానాల బాలసుబ్రమణ్యం, సయ్యద్ మోహిద్దీన్, భారతి, జమున, మురళి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



చిత్తూరులో పోలీసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతినెలా మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్' కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయం, ఏఆర్.కార్యాలయం, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్లలో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం నిర్వహించారు. 'స్వచ్ఛత అనేది మన బాధ్యత మాత్రమే కాదు, అది మన సమాజానికి ఇచ్చే బహుమతి' అంటూ జిల్లా ఎస్పీ ప్రజలందరూ పరిశుభ్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా మన ఆరోగ్యం, మన సమాజం కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు కార్యాలయం, ఏ.ఆర్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ల పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యకలాపాలను చేపట్టడం, తద్వారా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మంచి పరిసరాలు మంచి ఆలోచనలకు దారితీస్తాయి. ప్రతిఒక్కరూ పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు.

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, మేయర్ ఎస్.అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి, చుడా చైర్‌పర్సన్ కె.హేమలత, నగరపాలక అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు కోసం పుష్‌కార్ట్ బిన్లను పంపిణీ చేసి మొక్కను నాటారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, సీఆర్ రాజన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పంపిణీ

నగరపాలక కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ కార్మికులు సంబంధించి ఎక్స్ గ్రేషియా సొమ్ములను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. శనివారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, మేయర్ ఎస్.అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.



పలమనేరులో..

సోమల: స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై మండల స్థాయి అధికారులు కూటమి నాయకులు మండల అభివృద్ధి కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ ప్రజలు తమంతకు తాముగా స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యాధులు ప్రబలకుండా దోమలు అభివృద్ధి చెందకుండా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, ఈఓఆర్‌డి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా భావించాలని తెలిపారు. పరిశుభ్రత అనేది మన జీవితంలో ఒక భాగం కావాలన్నారు. బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, తహశీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ హరినాథరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్, జిల్లా కార్యదర్శి కృష్ణమ నాయుడు, శ్రీధర్ యాదవ్, దేవ సుందరం, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్, నియాజ్‌అలీ, ధనుంజయ నాయుడు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు.
అనంతరం గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మండల సర్వే లావణ్య, ఆర్ఐ మధుసూదన్, వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

శాంతిపురం: మండలంలోని అన్ని పంచాయతీల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయ ఆవరణ, బస్టాండు, రోడ్లపై చెత్త నిల్వలు తొలగించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణను అందరూ చేపడతామని ప్రతిజ్ఞ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, ఆర్ఎస్ మనీ, పివి నాగరాజు, చలపతి, గోపాల్, కేదార్నాథ్ నాయుడు పాల్గొన్నారు.

పలమనేరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం పలమనేరు పట్టణంలోని దినసరి కూరగాయల మార్కెట్, బాపూజీ ఉద్యానవనం, పురపాలక సంఘ ఆవరణంలో మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి రమణారెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మునిసిపల్ మేనేజర్, అసిస్టెంట్ ఇంజనీర్, కౌన్సిలర్లు, పురపాలక సంఘం సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రొంపిచర్ల: మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని సర్పంచ్ ఆర్ ఇబ్రహీం ఖాన్ నిర్వహించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రొంపిచర్ల గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంటికి చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈవో సత్యం రెడ్డి, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను, ప్రజలకు అవగాహన కోసం ర్యాలీలు నిర్వహించి, పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతామని ఎంపీడీవో బాలాజీ శనివారం అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి భాస్కర్, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ గజేంద్రపాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్తూరు రూరల్ 4, అర్బన్ –2, గుడిపాల మండలం ఒకరు చొప్పున మొత్తం ఏడు మందికి రూ.11.86లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న పేదవారికి సీఎం సహాయ నిధి వరం లాంటిదని తెలిపారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి- సోమల: కుష్టు వ్యాధి నివారణ పై ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న కార్యక్రమాలపై వైద్యాధికారి బాలాజీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు ఒకరోజు అవగాహన కార్యక్రమం వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి బాలాజీ మాట్లాడుతూ కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదని అవగాహనతో వ్యాధి రాకుండా వచ్చిన నివారించుకోవచ్చునని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా స్పర్శ లేని మచ్చలు ఉంటే సర్వే ద్వారా గుర్తించి యాప్‌లో నమోదు చేయాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు. సర్వేని పారదర్శకంగా నిర్వహించి లక్షణాలు కలిగిన వారిని యాప్‌లో నమోదు చేసి ప్రభుత్వం ఉచితంగా అందించే మందులు మాత్రలను వారికి అందజేసే విధంగా సర్వే చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిపిఎమ్ఓ దేవదాసు, సూపర్వైజర్ ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

యువతకు క్రీడాపోటీలు

ప్రజాశక్తి- గంగవరం: కేంద్ర ప్రభుత్వ యువత, క్రీడల విభాగం క్రింద పనిచేస్తున్న నెహ్రూ యువకేంద్ర చిత్తూరు విభాగం, గంగవరం సంజీవని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంగవరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం యువకులకు బ్యాడ్మింటన్, పరుగు పందెం, వాలీబాల్ క్రీడలలో బ్లాక్ లెవల్ పోటీలు ఉదయం 9గంటల నుంచి నిర్వహించి, విజేతలకు కేంద్ర ప్రభుత్వపరంగా ధ్రువీకరణ పత్రాలు, మెడల్స్ అధికారుల ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని సంజీవని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమా మహేష్ తెలిపారు. ఆసక్తి కల యువకులు పాల్గొనాలని పేర్కొన్నారు.

మహిళలు పారిశ్రామికంగా ఎదగాలి: ఎమ్మెల్యే

రూ.12.62 కోట్ల చెక్కు పంపిణీ



ప్రజాశక్తి- వీకోట: మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి వారి అభివృద్దే సమాజాభివృద్ధిగా ముందుకెళ్తోందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మెగా రుణమేళా కార్యక్రమం శనివారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజకంగానే గాక పారిశ్రామికంగా కూడా ఎదగాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. అందులో భాగంగా ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక శక్తిగా భవిష్యత్తులో ఎదిగేందుకు బ్యాంకర్లు మహిళలకు విరివిగా రుణాలు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, టీడీపీ నాయకులు రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్ గౌడ్, ఏపీఎం లావణ్య, నాయకులు విశ్వనాథ్, సోమశేఖర్, చౌడప్ప రామ్మూర్తి, శబరీష్, సతీష్, ఉదయ్ పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సోమశేఖర్ నాయుడు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉపాధ్యాయులు ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా నాయకత్వం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివార యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు అధ్యక్షతన ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగులకు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.మణిగండన్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదని వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాధ్యక్షులు రహానా బేగం, రెడ్డప్ప నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీనావతి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా, జిల్లా కార్యదర్శులు ఈశ్వర్ మహేంద్ర, ఏకాంబరం, పార్థసారథి, ఆడిట్ కన్వీనర్ బాబు, ఆడిట్ కమిటీ సభ్యులు రవీంద్రబాబు, మోహన్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో అలసత్వం వద్దు

మండల అధికారుల సమీక్ష లో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



ప్రజాశక్తి- వీకోట: ప్రభుత్వానికి మంచి పేరును తీసుకువచ్చేలా అధికారుల పనితీరు ఉండాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి సూచించారు. వి.కోట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారి అధికారులను అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదటగా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమశాఖ, ఆర్డబ్ల్యూఎస్, ఉపాధి హామీ, విద్యుత్, గృహనిర్మాణ శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ మరియు పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖ, వైద్య, పశు వైద్య, విద్యాశాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న భవనాలు, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రణాళికలు, రెవిన్యూ సదస్సులల్లో అందిన అర్జీల ఆన్లైన్ అంశం, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, లబ్ధిదారుల గుర్తింపు, పెండింగ్ పనులు మరియు బిల్లులు అదేవిధంగా సకాలంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ ప్రధానంగా చర్చకు వచ్చాయి. అర్హులైన లబ్ధిదారులకు భవిష్యత్తులో ప్రతి పథకం పారదర్శ కంగా అందేలా అధికారులు చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య తలెత్తకుండా మండల జిల్లా పరిషత్ నిధులను ఉపయోగించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యాశాఖలో ఖాళీలను గుర్తించి ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలిపారు. ఇక వైద్యశాఖలో స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంల సమస్యపై కలెక్టర్‌తో చర్చిస్తామని తెలిపారు. ఎంపీడీవో ఈశ్వరన్, తహశీల్దార్ పార్వతమ్మ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ స్టాలిన్, ఏపీవో గౌరీ శంకర్, పిఆర్ ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం లావణ్య, మెడికల్ ఆఫీసర్ మాధవి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ పాల్గొన్నారు.

అక్షరాస్యులు కావాలన్నదే ఉల్లాస్ లక్ష్యం: ఎంపీడీవో

ప్రజాశక్తి- సోమల: మహిళా సంఘాలలోని ప్రతి మహిళ అక్షరాస్యులు కావాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి వాలంటీరు తప్పక కృషి చేయాలని మండల అభివృద్ధి అధికారి నారాయణ కోరారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని 34 మంది ఉల్లాస్ వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ప్రభుత్వం అందజేసిన విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఏపీఎం శివ మాట్లాడుతూ మండలంలో 340 మంది అభ్యాసకులను గుర్తించడం జరిగిందని ఒక్కొక్క వాలంటీరు పది మంది అభ్యాసకులకు చదువు నేర్పడం కోసం అవసరమైన వస్తువులు అందజేసి అభ్యాసకులకు అక్షరాలు నేర్పించడం జరుగుతుందన్నారు. వయోజన విద్య సూపర్వైజర్ గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘాలలోని మహిళలకు కనీస పరిజ్ఞానం కోసం ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సీసీలు వాహిద్ భాష, గంగోజి, మునిరత్నం వాలంటీర్లు పాల్గొన్నారు.

కుప్పం పక్క స్టేషన్లలో రైళ్లు ఆపాలి

ప్రజాశక్తి- కుప్పం టౌన్: కుప్పం పక్క రైల్వే స్టేషన్లు అయిన మల్లానూరు, గుడుపల్లి రైల్వేస్టేషన్లలో అన్ని రైళ్లు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని దక్షిణ పడమర రైల్వే అధికారులకు కుప్పం సాయిమాత సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు జగదీష్ బాబు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ అమృత్ భారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం కుప్పం రైల్వే స్టేషన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చినట్టు తెలిపారు. ఇందులో ఈనెల 21వ తేదీ నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు కుప్పం రైల్వేస్టేషన్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుందన్నారు. రైల్వే పనులు జరిగే సమయంలో కుప్పం రైల్వే స్టేషన్‌లో ఎటువంటి రైలు నిలుపుదల చేయడం కుదరదని, కావున ప్రయాణికులు సహకరించాలని ఇదివరకే రైల్వే శాఖ ప్రకటించినట్టు తెలిపారు. అయితే ప్రతినిత్యం కుప్పం నుండి బెంగళూరుకు వేలాదిమంది ప్రజలు ప్రయాణిస్తుంటారని, వారి సౌకర్యార్థం కుప్పం రైల్వే స్టేషన్‌కు సమీపంలోని మల్లానూరు, గుడుపల్లి ప్రాంతాలలో రైళ్లు ఆపేలా చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులను కోరారు. స్పందించిన అధికారులు రెండు రోజులలో నిర్ణయం తీసుకుంటామన్నారు.



క్రైం న్యూస్

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలం గుండ్ల సాగరంకు చెందిన వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకునింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుండ్ల సాగరం గ్రామానికి చెందిన గోవిందప్ప కుమారుడు సురేంద్రబాబుకు సోడియంపల్లి గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన శ్రీరాములు కుమార్తె రోజాకు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. సురేంద్ర బాబు వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగించేవాడు వీరికి పిల్లలు లేరు. ఇటీవల కాలంలో గుండ్ల సాగరం గ్రామానికి చెందిన ఒక మహిళతో తన భర్తకు వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో రోజా పదేపదే బాధపడేదని తన కుటుంబ సభ్యులతో విషయం చెప్పుకొని మదన పడేదని తెలిపారు. తన భర్తతో మార్పు రాకపోవడంతో శుక్రవారం రాత్రి రోజా భర్త సురేంద్రబాబు ఇంట్లో గొడవపడ్డారని, శనివారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు. రోజా తండ్రి శ్రీరాములు ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని డీఎస్పి పార్థసారథి, కుప్పం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, గుడిపల్లి మండల ఎస్సై శ్రీనివాసులు పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరులో పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివారలు ఇలా ఉన్నాయి. పట్టణంలో శనివారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో కొత్తపేట గంగమ్మగుడి వీధిలో గల రాచమడుగు రంగయ్య శెట్టి ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు శర్మ ఆత్మహత్య చేసుకుని మరణించి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన ప్రాంతానికి చేరుకున్న పోలీసులు ప్రాథమికంగా దర్యాప్తు చేసి ఉరి వేసుకున్నట్లు నిర్ధారించారు. శ్రీనివాస్ శర్మ అదే పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. సంఘటన ప్రాంతంలో మృతుడు బంధువులు ఆర్తనాదాలు మిన్నంటాయి. స్కూల్‌కు వెళ్లి వేస్తానని లోకాన్ని వదిలేసి వెళ్ళిపోయావా అంటూ మృతిని భార్య, పిల్లలు కన్నీటి పర్యంతమయ్యారు. డిఎస్‌పి ప్రభాకర్ సిఐ నరసింహారాజు, ఎస్ఐ స్వర్ణతేజ ఘటన ప్రాంతానికి చేరుకుని దర్యాప్తు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉందని అన్నారు.

పోలీస్ స్టేషన్లో

లొంగిపోయిన మాజీ ఎమ్మెల్యే

షరతులతో కూడిన స్టేషన్ బెయిల్



ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ్ శనివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో స్థానిక పోలీసుస్టేషన్‌లో లొంగిపోయారు. సీఐ నరసింహారాజు మాట్లాడుతూ కొలమాసనపల్లి పంచాయతీ మాదిగ బండ క్వారీలో వాహనాలను దౌర్జన్యంగా తీసుకెళ్లిపోయారని కేసుకు సంబంధించిన హైకోర్టు ఉత్తర్వుల మేరకు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ్ మరో నలుగురు మొత్తం ఐదు మంది పోలీస్ స్టేషన్లో సరెండర్ అయ్యారని తెలిపారు. తదుపరి చట్టానికి లోబడి షరతులతో కూడిన స్టేషన్ బెయిల్ రూ.25 వేల పూచికత్తుతో ఇవ్వడం జరిగిందని తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య



ప్రజాశక్తి- రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు బోడిరెడ్డిగారిపల్లి పంచాయతీ ఆవుల పెద్దిరెడ్డిగారిపల్లెకు చెందిన దుర్గం సిద్ధప్ప కుమారుడు దుర్గం ప్రభాకర్(50)ను అరికెల వారిపల్లికి చెందిన కొందరు కొడవలితో నరికి దారుణంగా హత్య చేశారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. గ్రామస్తుల తెలిపిన వివరాల మేరకు నాలుగు రోజుల క్రితం అరికలవారిపల్లెకు చెందిన సుబ్బయ్య ప్రభాకర్ భూమిలోని వేరుశెనగ తోటలో ఆవులు మేపుతుండగా ప్రభాకర్ భార్య భూలక్ష్మి సుబ్బయ్యను మందలించింది. ఈ విషయం మనసులో పెట్టుకున్న సుబ్బయ్య, శివ శంకర్ల, గణేష్, మహేష్, భాస్కర్‌లకు విషయం చెప్పి కాపు కాసి భూలక్ష్మి భర్త ప్రభాకర్‌ను కొడవలితో దారుణంగా నరికి చంపేశారు. పొలంలో తీవ్ర రక్తస్రావమై ప్రభాకర్ అక్కడికక్కడే మరణించారు.

11 మంది బైండోవర్: ఎస్సై

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహించనున్న పశువుల పండుగ సందర్భంగా ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించేందుకు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా 11 మందిని బైండోవర్ చేసినట్టు ఎస్సై శివ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పశువుల పండుగ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు పశువుల పండుగ తిలకించేందుకు వచ్చేవారు కూడా జాగ్రత్తలు వహిస్తూ జల్లికట్టు జరిగే ప్రాంతంలో ప్రమాదాలకు చోటు లేకుండా జాగ్రత్త వహించాలని నిర్వాహకులు కూడా అందుకు తగిన విధంగా పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో పండుగ జరిగే విధంగా చూడాలని కోరారు.